

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు.

-సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
-వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
-బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
-స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
-370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
-కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
-పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

2వ పేజీలో...

## ట్యాక్స్ ఫ్రీ రాష్ట్రంగా సిక్కిం

2వ పేజీలో...



-అక్కడ ఆదాయపు పన్ను వర్తించదు
-ఎంత సంపాదించుకున్నా నో ట్యాక్స్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి,జనవరి 31: రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను కూడా ఒక అంశం కావడంతో దీనిపై ఎలాంటి నిర్ణయాలు ఉంటాయన్న దానిపై ఉద్యోగుల్లో ఏటా ఆశలు ఉంటాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్‌ప్రవేశ పెట్టనున్నారు. టాక్స్ శ్లాబ్‌లు, మినహాయింపులపై ఎలాంటి ప్రకటన వస్తుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఆదాయ పన్ను గురించి పట్టింపే లేని రాష్ట్రం మన దేశంలోనే ఒకటి ఉంది. ఎందుకంటే, ఆ రాష్ట్రంలో ఆదాయ పన్ను 100శాతం రద్దయింది. ఆ రాష్ట్రం.. 'సిక్కిం' ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఎనిమిదో బ్జడెట్ సమర్పణకు సిద్ధమయ్యారు,

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను.

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి,జనవరి 31: నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈరోజు (శుక్రవారం) ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది.

-26.3 ఎకరాల్లో రూ. 2400 కోట్లతో 14 అంతస్తులు నిర్మాణం



# నూతన ఉస్మానియా ఆసుపత్రికి సీఎం శంకుస్థాపన

2వ పేజీలో...



## ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి31: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైసెలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

2వ పేజీలో...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి31: అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నాడంటూ బిచ్చగాళ్లు అవగాహన లేకుండా మాట్లాడుతుంటే సమాధానం చెప్పాల్సిన అవసరంలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న మంత్రి కోమటిరెడ్డి... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర శూన్యమన్నారు. అప్పట్లో రాజీనామా చేయడం.. బైఎలక్షన్ నిర్వహించడం.. ఆంధ్రనేతల దగ్గర డబ్బులు తీసుకోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. మ్మడి నల్గొండ జిల్లా, పాలమూరుకు నీళ్లు అందించే ఎస్ ఎల్‌బీసీ ప్రాజెక్టు లపై కక్షగట్టి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ... ఇప్పుడు బయటకు వచ్చిన కేసీఆర్?.. దెబ్బ కొడితే లేవలేరు అంటున్నారు ... మేము తిరగబడితే కేసీఆర్, కేసీఆర్ పార్టీ ఉండదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? నేతలు ఫోన్ టాపింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నారు ... అమెరికా నుంచి ఇండియాకు రావాలంటే భయపడుతున్నారని విమర్శించారు.

-అసెంబ్లీకి రావాలంటేనే భయపడుతున్న నేత
-మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ కుంభకర్ణ నిద్ర



-మహిళల అభివృద్దే కేంద్రంగా నిధుల కేటాయింపు
-బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

2వ పేజీలో...

## విద్య, ఆరోగ్యంపై ప్రజా ప్రభుత్వం దృష్టి

## నీళ్లమీద రేవంత్‌రెడ్డి నీచ రాజకీయం



2వ పేజీలో...

మూలంగా గొప్ప మానవ వనరులు రాష్ట్రంలో అభివృద్ధి చెందుతాయి ఫలితంగా ప్రపంచాన్ని ఏలే శక్తి తెలంగాణ కు దక్కుతుందని ఆయన అన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నామని ఇప్పటికే 60 స్కూళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని, మహిళలకు విద్యను అందిస్తే ఆ ఫలితం కేవలం ఆమెకే కాకుండా కుటుంబానికి.. సమాజానికి మేలు జరుగుతుందని వివరించారు. కుటుంబ వ్యవస్థ దేశానికి బలం.. ఆ కుటుంబ వ్యవస్థను నడిపించే శక్తి అమ్మ, భార్య, సోదరీ రూపంలో ఉన్న మహిళ అని అభివర్ణించారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మహిళల అభివృద్ధికి అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నామని వివరించారు, వారికి చదువు, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని.. విద్యార్థినీలు కళాశాలలకు వెళ్లేందుకు, మహిళలు ఉచితంగా పని ప్రదేశాలకు వెళ్లేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని.. వీటితో రాష్ట్ర ప్రభుత్వం ఆగిపోదని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. సహజంగా వీటిని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తారు అందుకు భిన్నంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు కేటాయిస్తుందని, సోలార్ విద్యుత్ లో పెట్టుబడుల కోసం బ్యాంక్ లింకేజీ ఇప్పించడం, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేయడం మహిళలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఈ తరహా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పథకం దేశంలోనే గొప్ప పథకంగా అభివర్ణించారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దబోతున్నామని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని, వారి తరఫున వడ్డీని ఆర్థిక శాఖ చెల్లిస్తుందని, ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ కు ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన ఇందిరాగాంధీ మహిళలు ఏ పనినైనా చేయగలరని నిరూపించారని తెలిపారు. 1959లో 15 మంది విద్యార్థినీలతో ప్రారంభమైన సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ప్రస్తుతం 3000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థినిలు గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారని అభినందించారు.

ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో



ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. అయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు



నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

# నీళ్లమీద రేవంత్‌రెడ్డి నీచ రాజకీయం

## -రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేయాలి

## -కేసీఆర్ పథకాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్

మొదటిపేజీ తరువాయి...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి31: నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్ల నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరఫున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

# ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి...



హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్




మొదటిపేజీ తరువాయి...

మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బ్జడెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు.

వినియోగించాలి. అంతేగాని ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ధి గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదరుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్ని స్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జీఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జీఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్దీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాలజీలతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు



లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు. భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని అంచనా

**-ఆర్థిక పరిస్థితులు మరింత మందకొడిగా ఉండే అవకాశం**

**-తయారీరంగంలో మందగమనం..కార్పోరేట్ పెట్టుబడుల్లో తగ్గుదల**

**-రబీపంటల దిగుబడిపైనే ఆర్థిక ఊతం ఆధారపడేలా పరిస్థితులు**

**-పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే**




న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి31: 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2024-25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం అనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫ్లై÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024-25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023-24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022-23లో 7.2శాతం, 2021-22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023-24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!

మినహాయింపును పొందుతారు. 1975లో, ఇండియన్ యూనియన్‌లో సిక్కిం రాష్ట్రం విలీనమైన సమయంలో, భారత ప్రభుత్వంతో ఈ రాష్ట్రం ప్రత్యేక ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సిక్కిం ప్రజలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు లభించింది. ఈ ప్రత్యేక హక్కు అక్కడి ప్రజల ఆదాయాన్ని పెంచుతోంది పెట్టుబడులను ఆకర్షిస్తోంది. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మాదిరిగా కాకుండా, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను నుంచి 100 శాతం మినహాయింపు పొందారు, రూ.కోట్ల సంపాదించినా ఒక్క రూపాయి కూడా పన్ను కట్టక్కరలేదు. ఈ పన్ను రహిత ప్రత్యేకత సిక్కిం ఆర్థిక వృద్ధిని వడివడిగా నడిపిస్తోంది. పర్యాటకం, వ్యవసాయం / చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తోంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్ 1961 కింద 'సిక్కిమీస్' గా గుర్తింపు పొందిన అందరు వ్యక్తులు.. తాము సంపాదించే వడ్డీ రాబడి, డివిడెండ్‌లతో సహా ప్రతి రూపాయి ఆదాయంపైనా పూర్తి పన్ను మినహాయింపు పొందుతారు. సిక్కిం ప్రజలకు లభించే ఈ ప్రత్యేక హక్కుకు భద్రత కూడా కల్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 (ఈ) / ఆదాయ పన్ను చట్టం 1961లోని సెక్షన్ 10 ద్వారా ఈ మినహాయింపునకు రక్షణ ఏర్పాటు చేశారు. భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల ప్రజలు ఒక పరిమితిని దాఖలు చేయడానికి, సాధారణంగా, జులై 31 చివరి తేదీగా ఉంటుంది. అయితే, సిక్కిం నివాసితుల ఆదాయం రూ.కోట్లకు చేరుకున్నప్పటికీ వాళ్లకు ఇన్‌కమ్ టాక్స్ రూల్స్ వర్తించవు. కాబట్టి, సిక్కిం నివాసితులు ఆదాయ పన్ను పత్రాలను కూడా సమర్పించాల్సిన అవసరం లేదు, ఐటి దాఖలు నుంచి మినహాయింపు పొందారు. ఆదాయ పన్ను చెల్లింపు మినహాయింపు మాత్రమే కాదు.. మార్కెట్ రెగ్యులేటర్ 'సెబీ', సిక్కిం నివాసితులకు పాన్ కార్డ్ అంశంలోనూ ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలంటే పాన్ కార్డ్ కచ్చితంగా అవసరం. ఈ విషయంలో సిక్కిం ప్రజలకు మినహాయింపు ఉంది. వాళ్లు పాన్ కార్డ్ లేకుండా కూడా స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు.



# మా నాన్న ఆశీర్వాదం వల్లే పద్మభూషన్ వచ్చింది

**సొంత లాభం కొంతమానుకొని సమాజం కోసం చేయాలి : నందమూరి**

హైదరాబాద్, జనవరి31: మా నాన్న గారి ఆశీర్వాదం వల్లే పద్మ భూషణ్ వచ్చింది' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు బసవతారకం ఆస్పత్రిలో బాలయ్యకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పద్మ భూషణ్ తనను వరించిందన్నారు. పదవులు మనకు అలంకారం కాదని.. మనకు పదవులు అలంకారం కావాలని అన్నారు. తాను ఎప్పుడూ ఏదీ ఆశించి చేయలేదన్నారు. ఇది తన నాన్న ఆశీర్వాదం అని పేర్కొన్నారు. ఇలాంటి సన్మానాలు మరింత బాధ్యతను పెంచుతాయని చెప్పారు. ఇంకా చాలా విషయాలు బాలయ్య మాట్లాడారు. 'నాకు వచ్చిన ఈ అవార్డు మీకు అందరికి వచ్చినట్లే. ఈ రోజు నాకు వచ్చిన అవార్డు రేపు మీకు రావచ్చు. స్వంత లాభం కొంత మానుకొని సమాజం కోసం పని చేయండి. వరుసగా నాలుగు సినిమాలు హిట్ అవటం, వరుసగా మూడుసార్లు గెలవటం, ఇప్పుడు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది. నా కుటుంబం అయిన.. బసవతారకం, హిందూపూర్ నియోజకవర్గం ప్రజలు వారికి అవార్డు వచ్చినట్లు భావిస్తున్నారు. ఎన్నో జన్మల పుణ్యం అయితే ఇలాంటి కుటుంబం దొరుకుతుంది. కాలం మారుతుంది. కాన్సర్ పెరుగుతుంది. దానికి తగ్గట్లుగా మనం పయనించాలి. కొత్త మెషినరీస్‌కి స్వాగతం పలకాలి. మా అమ్మ గారి ఆశయం కోసం ఎంతో మందికి తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్నాం. సహకారం అందిస్తున్న దాతలకి, ప్రభుత్వాలకి, బ్యాంకర్స్‌కి కృతజ్ఞతలు. కళారంగానికి చేసిన సేవలు మరువలేనిది. దానికి గుర్తింపే ఈ గొప్ప అవార్డు. ఏ సినిమా చేసినా ఎంతో ఆలోచించి చేస్తాం. ఈ అవార్డు మా నాన్న, అమ్మకి అంకితం. మా నాన్న ఎన్నో సేవలు చేశారు. ఆయనకి భారతరత్న రావాలి.' అని బాలకృష్ణ అన్నారు. పద్మ భూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణకు బలవతారకం ఆస్పత్రిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలకృష్ణ, వసుంధర దంపతులు హాజరయ్యారు. బసవతారకం హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ డివెన్సీ ఎక్విప్‌మెంట్‌ను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలయ్య.. దీని ద్వారా అతి తక్కువ ఖర్చుతోనే అత్యంత తక్కువ పెయిన్‌తో ఖచ్చితమైన వైద్యం అందించే వీలుంటుందని చెప్పారు. శస్త్ర చికిత్సలో అత్యాధునిక వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ విషయంలో గర్వపడుతున్నామని పేర్కొన్నారు. 800 లకు పైగా రోబోటిక్ సర్జరీలు చేశామని బాలకృష్ణ తెలిపారు. దేశంలోనే ఇన్ని రోబోటిక్ సర్జరీలు చేసిన ట్రస్ట్ ఒక్క బసవతారకం హాస్పిటల్ మాత్రమేనని చెప్పారాయన. కార్పొరేట్ హాస్పిటల్స్‌తో పోలిస్తే యాభై శాతం తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నామన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా క్యాన్సర్ రోగులు త్వరగా కోలుకుంటారని.. సంకల్పం, సేవ బలంతో ముందుకు సాగుతున్నామని బాలయ్య పేర్కొన్నారు.

ఇమంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకి వడ్డించే మధ్యాహ్న భోజన నాణ్యతను అలాగే మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి వారితో ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది, ఏమేమి మీకు వడ్డిస్తున్నారు అనే వివరాలు విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.విద్యార్థులు ఏవిధంగా చదవాలి,పరీక్షలు ఎలా రాయాలని పలు సూచనలు విద్యార్థులకు కలెక్టర్ చేశారు. తదుపరి పాఠశాలలో నిర్వహిస్తున్న కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు సంబంధించి హాజరవుతున్న యాక్టివ్ టీచర్లను ఉద్దేశించి కలెక్టర్



మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని నింపారు. పదో తరగతి విద్యార్థులకు సరియైన మార్గ నిర్దేశం చేయవలసిందిగా ,చక్కని సలహాలు ఇవ్వాల్సిందిగా, విద్యార్థుల్లో దాగి ఉన్న భయాన్ని తొలగించాలని ఒత్తిడిని గుర్తించి పరిష్కరించాలని భవిష్యత్తులో వారు స్థిరపడేలా సరియైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు రానున్న 50 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి జిపిఎతో పాటు నాణ్యమైన ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చక్కటి ప్రతిభ గల వారని వారి ప్రతిభకు తగ్గ ఫలితాలు విద్యార్థుల ఫలితాల ద్వారా ప్రస్ఫుటం కావాలని సూచించారు. పదవతరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానం లో ఉంచేందుకు ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ప్రేరణ ఇచ్చే క్రమంలో అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సహకారంతో, మార్గ నిర్దేశకత్వంలో ఒక జిల్లా కలెక్టర్ గా జీవితంలో స్థిరపడడానికి కారణమయ్యారని కావున విద్యార్థి భావి జీవితానికి ఉపాధ్యాయుడు పాత్ర ఎంత ప్రధానమైనదనే విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ , క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రిన్సిపాల్ బి.రమేష్ రిసోర్స్ పర్సన్స్ మారం పవిత్ర, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , జాఫర్ , రమేష్ బాబు ,చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా వుండే ఎంజి రోడ్ లో యువత, పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని అకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే షోరూం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని, దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం, బత్తుల సుభాషిణి రెడ్డి, రేపాల సుధీర్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ఎల్గూరి వెంకటేశం గౌడ్, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించి డిసెంబర్ 20 , 2024 లోపు ఫీజు బకాయిలు అందరికీ చెల్లిస్తానని, ఏ కళాశాలను కూడా వదలకుండా ఇస్తామని హామీ ఇచ్చారని ఆ వాగ్దానం నేటి వరకు అమలు కాలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు దిక్కుతోచని పరిస్థితిలో కళాశాలలు నిర్వహించలేక చతికిలబడుతున్నప్పటికీ ప్రభుత్వము కనికరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫీజు బకాయిలను ఇచ్చి ఇవ్వనట్టుగా కేవలం 25 శాతం యాజమాన్యాలకి ఐదు శాతం ఫీజులు చెల్లించి 75 శాతం యాజమాన్యాలకి ఏమి చెల్లించకుండా కాలయాపన చేస్తూ అటు విద్యార్థుల భవిష్యత్తును, ఇటు యాజమాన్యాల భవిష్యత్తును అయోమయంలో ఉంచి రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపును అందరూ స్పందించి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రత్యేక తెలంగాణలో గద్దర్ పోరాటం చిరస్మరణీయం



**-గద్దర్ పేరిట అవార్డులంటే.. ఏటా స్మరించుకోవడమే**

**-గద్దర్‌ను విమర్శిస్తే..వారుండే ప్రాంతానికి ఆపేరే పెడతాం**

**-గద్దర్‌ను ప్రగతిభవన్‌కు రానీయని వారు ..ఇప్పుడు బయట ఉన్నారు**

**-గద్దర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ ఉద్వేగపూరిత ప్రసంగం**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి31: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన గద్దర్ పేరిట అవార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని.. ఆయన పేరిట అవార్డు ఇవ్వడమంటే ప్రతియేటా ఆయనను స్మరించు కోవడమేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజానికి స్ఫూర్తినిచ్చేలా గద్దర్ అవార్డు ఉండాలని భావించానని.. అందుకే గద్దర్ అవార్డుల బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అప్పగించానని తెలిపారు. గద్దరన్న మరణించినప్పుడు ఆయన చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని.. కానీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేడియం గేట్లకు తాళం వేసిందన్ని÷ర్ అయ్యారు. గద్దర్ చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని కొనియాడారు. గద్దర్ 77వ జయంతిక అర్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. భాషా సాంస్కృతిక శాఖ, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజకీయంగా ఒంటరిననే భావన వచ్చినప్పుడల్లా గద్దర్ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకునే వాడిని. నీ బాధ్యత నెరవేర్చు ప్రజలు తప్పకుండా నిన్ను గుర్తించి అవకాశం ఇస్తారని చెప్పేవారు. వారి మాట నిజమైంది‘ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన గద్దర్ జయంతి కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... గద్దర్ ఆఖరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని కొనియాడారు. గద్దర్ చెప్పినట్లే నా బాధ్యత నెరవేర్చాను.. ప్రజలు నాకు అవకాశం ఇచ్చారని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి సిఫార్సు చేశాం. గద్దర్, గోరటి వెంకన్న, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర తిరుమలరావుకి పద్మ అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదించామని తెలిపారు. కానీ పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదుగురి పద్మ అవార్డులు ఇచ్చారు.. వాళ్ల కంటే మేం ప్రతిపాదించిన వాళ్లు తక్కువా అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర చేసిన తప్పును సరిదిద్దుకుంటుందని లేఖ కూడా రాశా.. కానీ వాళ్లు తప్పు సరిదిద్దుకోకుండా గద్దర్‌కు అవార్డ్ ఇవ్వమని అన్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇంకోసారి గద్దర్ గురించి తప్పు మాట్లాడితే.. సంబంధిత పార్టీ కార్యాలయం పరోక్షంగా బీజేపీఉండే ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ కొందరు నేతలు గద్దర్ ను ప్రజా భవన్ బయట నిలబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్ ను ప్రజా భవన్ బయట నిలబెట్టిన వ్యక్తులు.. ఇప్పుడు ప్రజా భవన్ బయట ఉన్నారని అన్నారు. గద్దర్ గురించి తప్పుగా మాట్లాడిన వ్యక్తికి ఓట్ల విప్లవం చూపిస్తామని హెచ్చరించారు. రాహుల్ గాంధీతో మాట్లాడి గద్దర్‌కు మేమే అవార్డు ఇప్పిస్తామన్నారు. అవార్డులు ఇచ్చేది మేమే అని భాజపా నేతలు అంటున్నారు. వారి పార్టీ కార్యాలయం తెలంగాణలో ఉంది. ఇంకోసారి గద్దర్ గురించి తప్పుగా మాట్లాడితే భాజపా ఆఫీసు ఉన్న ప్రాంతానికి, కాలనీకి గద్దరన్న పేరు పెడతాం. ప్రతి దానికీ మా దగ్గర మందు ఉంది. గతంలో గద్దర్‌ను అవమానించిన వారికి తగిన శాస్తి జరిగింది. గద్దరన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం‘ అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మరణం తరవాత గద్దర్ భౌతిక కాయాన్ని తీసుకెళ్తే.. గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియానికి తాళం వేసిందని మండిపడ్డారు. గద్దరన్న చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గద్దర్ చివరి శ్వాస వరకూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని అన్నారు. తెలుగు సినీ రంగానికి.. గద్దర్ పేరుతో తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. గద్దర్‌కు కులం, మతం లేదు.. ఆయన విశ్వ మానవుడని అభివర్ణించారు. గద్దర్ తెలంగాణలో పుట్టడం మన అదృష్టమని ఉద్ఘాటించారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేస్తారని ఎవరూ ఊహించి ఉండరని చెప్పారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని అన్నారు. పాట, మాటతో లక్షలాదిమందిని ప్రభావితం చేశారని చెప్పుకొచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం గద్దర్ ప్రత్యేక పాట రాశారని గుర్తుచేశారు. గద్దర్ పాట తెలంగాణ ప్రజలను కదిలించిందని చెప్పారు. ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదన చేశామని చెప్పారు. గద్దర్, గోరటి వెంకన్న తదితరులకు ఇవ్వాలని లేఖ రాశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# గిరిజన మహిళ పట్ల ఇంతటి దురహంకారమా

## సోనియా, రాహుల్ తీరుపై మండిపడ్డ మోడీ



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల కాంగ్రెస్ నాయకత్వం అహంకారం, అగౌరవాన్ని ప్రదర్శిస్తోందని మోడీ ఆరోపించారు. ‘షాహి పరివార్(రాజకుటుంబం) అహంకారాన్ని చూడండి. గిరిజన నేపథ్యం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మును అవమానించారు. షాహి కుటుంబ సభ్యుడు ఒకరు ప్రసంగాన్ని ‘బోరింగ్‘ అని అభివర్ణించారు. మరొకరు పాపం అంటూ గిరిజనులను అవమానించారు‘ అని సోనియా గాంధీ పేరుని నేరుగా ప్రస్తావించకుండా ప్రధాని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంట్ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ ప్రసంగంపై ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పెదవివిరిచాయి. అయితే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రాష్ట్రపతిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఢిల్లీ ద్వారకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ, సోనియా గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన వర్గం నుంచి వచ్చిన రాష్ట్రపతిని అవమానించారని మండిపడ్డారు.రాష్ట్రపతి ప్రసంగం తర్వాత సోనియా గాంధీ మాట్లాడుతూ.. ‘రాష్ట్రపతి చివరికి అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది, పాపం‘ అని సోనియా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ‘బోరింగ్‘ అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగంగా అత్యున్నత పదవిని కాంగ్రెస్ అవమానించిందని, గిరిజనులపై కాంగ్రెస్ వైఖరిని ఇది స్పష్టం చేస్తుందని ఆరోపించింది. అయితే, తన తల్లి సోనియాగాంధీ వ్యాఖ్యలపై ఎంపీ ప్రియాంకా గాంధీ వివరణ ఇచ్చారు. ’ నా తల్లి 78 ఏళ్ల మహిళ. రాష్ట్రపతి సుదీర్ఘ ప్రసంగం ద్వారా అలసిపోయినట్లు మాత్రమే చెప్పారు. రాష్ట్రపతిపై తమకు పూర్తి గౌరవం ఉందని, ఈ విషయాన్ని మీడియా వక్రీకరించడం దురదృష్టకరం‘ అని ఆమె అన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

## పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: లోక పావని శ్రీ వాసవి మాత అత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మొట్ట మొదటిసారిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి మాలాధారణ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు శుక్రవారం 5 రోజు పూర్ణాహుతి తో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. 102 గోత్రీకులచే హెూమము, మహాపూర్ణ హుతి నిర్వహించారు. మహిళల పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాతకు ముడుపులు సమర్పించుకున్నారు. అమ్మవారికి చీరలు, రవిక ముడుపులు, ఒడి బియ్యం పోసి చల్లగా చూడాలని కోరుకున్నారు. అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవము సందర్భంగా ఊహించిన రీతిలో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవాలయం మాలాధారణ కమిటీ అన్ని ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తది యరాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ వాసవి మాల ధారణ కమిటీ, అన్ని వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు సింగిరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ శ్రీ వాసవి మాలా ధారణ కమిటి నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్ ,కలకోట లక్ష్మయ్య,ఈగా దయాకర్ ,కక్కిరేణి శ్రీనివాసు , తోట శ్యామ్ ,గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్ ,చల్లా లక్ష్మి కాంత్ ,వెంపటి శబరి,యామా సంతోష్,రాచకొండ శ్రీనివాసు, నూక రవి,రుద్రంగి రవి, మంచాల శ్రీనివాస్ గుమ్మడవెల్లి శ్యామ్, వెంపటి రవి తేజ,దేవర శెట్టి సత్యనారాయణ,బజ్జూరి శ్రీనివాసు, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, కలకోట అనిత, బిక్కుమళ్ళ లక్ష్మి, పబ్బతి వసంత,దేవర శెట్టి ఉమా రాణి, రాచకొండ జ్యోతి,తేడ్ల పల్లవి, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి,గుండా ప్రేమ లత, మొరిశెట్టి నివేదిత, తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత పారిశ్రామికుడు మీలా



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, శ్రమయేవ జయతే అనే సిద్ధాంతాన్ని నమ్మి సుధాకర్ పివిసి పైపుల కంపెనీని స్థాపించి అనతికాలంలోనే పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగి, రెండు సార్లు సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా పనిచేసి, పట్టణ అభివృద్ధి కి కృషి చేసి, చివరిదాకా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పరితపించి, ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి అవార్డును పొందిన మీలా జయంతి సందర్భంగా వారిని ఘనంగా స్మరించుకుంటూ నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, సాజిత్, దంతాల సాయి నవీన్,ఇబ్రార్ అహ్మద్, మధుకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలాసజీడిపప్పుకు అంతర్జాతీయంగా పేరుంది. అందుకే ఈ పట్టణానికి ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాల్లో జీడిపంట పండిస్తారు. ఈసారి జీడి పంట ఆశాజనకంగా ఉందని రైతులు అంటున్నారు. అయితే జనవరిలో కురిసే మంచు, ఇతర చీడపీడలను తలుచుకొని రైతులు భయపడిపోతున్నారు. అయితే చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే సమస్య ఉండదని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జీడి పూత దశలో ఉంది. సాధారణంగా జీడిలో పూత అక్టోబర్, నవంబర్ నెలల్లో మొదలై జనవరి, ఫిబ్రవరి వరకు వస్తుంది. జీడిచెట్టుకు వచ్చిన పూతలో సుమారు 200 నుంచి 800 వరకు పూలు వచ్చిన ఆ స్థాయిలో మిగిలేది ఉండదు. జీడిపూతకు రావాలంటే సుమారు 25 రోజుల నుంచి 30 రోజులు పొడి వాతావరణం ఉండాలి. కానీ అదే టైంలో మంచు కురవడంతో ఏటా పూత నిలవడంలేదని రైతులు వాపోతున్నారు. మంచుకు తోడు టి దోమ జీడిమామిడిలో లేత చిగుళ్లు, పూత, పూత కాడలను, చిన్న కాయల రసం పీల్చడంతో నష్టం వాటిల్లితుంది. రసం పీల్చడంతో వచ్చే కాయలపై, చిగుర్లపై ఆ ప్రభావం పడుతోంది. దీంతో పంటనాశనమవుతుంది. దీనికి కొన్ని మందులు పిచికారీ చేస్తే సరిపోతుందని అధికారులు చెబుతున్నారుచెట్లు చిగురించినప్పుడు లీటరు నీటికి ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా అసిటామాప్రిడ్ 0.5 గ్రాములు కలిపి మొదట పిచికారీ చేయాలి. పూత కొమ్మలు కనిపించినప్పుడు రెండు, మూడు వారాల తరువాత ఇమిడాక్లోప్రిడ్ 0.6 మి.లీ లీటరు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ, లీటర్ నీటికి కలిపి రెండోసారి పిచికారీ చేయాలి. కాయలు గోలీ సైజులో ఉన్నప్పుడు ల్యాండా సైహాలో త్రిన్ 0.6 మిల్లీ లీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లీటర్ నీటికి కలిపి మూడోసారి పిచికారీ చేయాలి. వీటితో పాటు వేపనూ నెను తగిన మోతాదులో కలిపి

ద్దాన ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లోనే 75 వేల ఎకరాల్లో జీడి తోటలున్నాయని జిల్లా ఉద్యానవనశాఖ లెక్కలు చెప్తున్నాయి. ఎకరాకు కనిష్ఠంగా 350, గరిష్ఠంగా 400 కిలోల పిక్కల దిగుబడి ఉంటుంది. జీడి పంటపై ఆధారపడి కనీసం లక్ష కుటుంబాలు ఆధారపడి జీవిస్తాయని అంచనా.జీడి పంట చేతికి రావాలంటే నవంబర్ నుంచి మే నెల వరకు కష్టపడాలి. ఎరువులు, క్రిమి సంహారక మందులు, ప్రోనింగ్ (కొమ్మలు కత్తిరించడం), పిక్క ఏరడం వంటివి పనులు చేయాలి. వాటన్నింటికి కూలీలు అవసరమవుతారు. వీటన్నింటికి లెక్కలేస్తే ఎకరాకు రూ.38 వేలకు పైగానే పెట్టుబడి అవుతుంది. అన్ని సవ్యంగా జరిగితే ఎకరాకు మూడు నుంచి నాలుగు బస్తాల జీడిపిక్క చేతికొస్తుంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉద్దానం ప్రాంతంలో జీడి పంట పండించే వాళ్లు. ఇక్కడ పండే జీడిపప్పు చాలా నాణ్యమైంది. అందుకే విదేశాల్లో మంచి డిమాండ్ ఉంటుంది. పప్పు పలుకు సైజును బట్టి నాణ్యత నిర్ణయిస్తారు. మొదటి రకం జీడిపప్పు స్థానికంగా దొరకదు. ఇలా జీడి పప్పును 16 రకాలుగా గ్రేడింగ్ చేస్తారు. మొదటిది 180 గుడ్లు రకం. కిలోకు 180 వరకు మాత్రమే జీడిపప్పు వస్తుంది. ఇది వెయ్యిరూపాయల వరకు ఉంటుంది. దీన్నే ఎక్కువగా ఎగుమతి చేస్తుంటారు. రెండో రకం కిలోకు 210 మాత్రమే తూగుతాయి. దీన్ని 210 రకం అంటారు. నాణ్యత తగ్గే కొద్దీ జీడిగుడ్లు సంఖ్య పెరుగుతూ ఉంటుంది. లాస్టది జేహెచ్ రకం. ఇందులో పలుకులు ఉండనే ఉండవు. మొత్తం చీలిపోయిన జీడిపప్పు ఉంటుంది. ఇలాంటి పప్పును ప్రసాదాల్లో ఎక్కువగా వాడుతుంటారు. ఇవి కాకుండా బద్దలుగా ఇచ్చే జీడిపప్పులో కూడా చాలా రకాలు ఉంటాయి. ఇలా మొత్తంగా 16 రకాలు ఉద్దానంలో విక్రయిస్తుంటారు.

ఆర్టీఏ అధికారుల ముందు 2,412 లైసెన్సుల రద్దు పరిశీలనకు ఉండడం విశేషం. ఇందులో మందుబాబులే అధికంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా 16,904 లైసెన్స్‌లు రద్దయ్యాయి.' వాహనదారుల నిర్లక్ష్యంపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై డ్రైవింగ్ లైసెన్స్ రద్దును ప్రయోగిస్తున్నా రు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై, ట్రాఫిక్, రవాణా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నా రు. తొలుత జరిమానాలతో సరిపెడుతూనే, పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారి డ్రైవింగ్ లైసెన్స్‌లనూ రద్దు చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల నుంచి వచ్చే లైసెన్సుల రద్దు ప్రక్రియను వేగవంతం చేసి ఉల్లంఘనులను బెంబేలెత్తిస్తున్నారు. లైసెన్స్‌ను సస్పెండ్ చేసేందుకు కేసులను రెండు కేటగిరీలుగా విభజించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన కేసులను మొదటి కేటగిరీగా, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు

శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేసే ప్రక్రియపైనా కసరత్తు చేస్తున్నారు. కారు నంబర్‌పై స్పీడ్ లేజర్ గన్ చిత్రీకరించిన దృశ్యాలను చూ స్తూ పలుమార్లు అతివేగంతో ప్రయాణించడాన్ని ట్రాఫిక్ పోలీసులు గుర్తించి, లైసె న్స్ సస్పెండ్ చేయాలని రవాణా శాఖకు పంపుతున్నారు. అంతేకాదు, లైసెన్స్ రద్దు లో ఉన్నప్పుడు వాహనం నడుపుతూ దొరికితే జైలు శిక్ష కూడా పడే వీలుంది. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనదారుల్లో క్రమశిక్షణ పెంపొందించే కార్యక్రమాలు సైతం ఆర్టీఏ అధికారులు నిర్వహిస్తున్నారు. రద్దు ప్రకియ ఇలా.: పోలీసుల నుంచి ఉల్లంఘనుల వివరాలు రవాణాశాఖకు చేరుతాయి. వారు పరిశీలించి సదరు వ్యక్తికి నోటీసులు పంపిస్తా రు. పది రోజుల్లో అతడు తన వివరణను ఆర్టీఏ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం, రవాణాశాఖ అధికారుల నిర్ణ యం మేరకు లైసెన్స్ రద్దు ప్రక్రియ జరుగుతుంది. కోర్టు నిబంధనల ప్రకారం, లైసెన్స్ రద్దు ప్రక్రియ ఉంటుంది.

# ప్రకాశంజిల్లాల్లో ఎయిర్ పోర్టు అడుగులు

ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: ప్రకాశం జిల్లాలో ఎయిర్‌పోర్టు కల సాకారమయ్యే టైమ్ వచ్చేసింది. కూటమి సర్కార్ చొరవతో ఒంగోలు ఎయిర్‌పోర్టు స్వప్నం సాకారం కాబోతుంది. సియం చంద్రబాబు నాయుడు చొరవతో ఏపీలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒంగోలు సహా ఏపీలో 7 కొత్త ఏయిర్‌పోర్టుల నిర్మాణాలు చేపట్టనున్నట్టు ప్రకటించారు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు. ఒంగోలుకు సమీపంలోని అల్లూరు ? ఆలూరు మధ్యలో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు అనుకూల భూములున్నాయని రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపించారు.. గతంలో వాన్‌పిక్ కోసం సేకరించిన భూముల్లో 732 ఎకరాలను కేటాయించే దిశగా ప్రణాళికలు సిద్ధం పట్టాలెక్కాయి.ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి అధికారుల బృందం ఒంగోలు పరిసర ప్రాంతాల్లో పర్యటించింది. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర జిల్లా అధికారులు బృందం సభ్యులతో కలిసి ఒంగోలు సమీపంలోని కొప్పోలు, అల్లూరు, ఆలూరు మధ్య ఉన్న వాన్‌పిక్ స్థలాలను పరిశీలించారు. ఇప్పటికే వాన్‌పిక్ ఆధీనంలో ఉన్న 600 ఎకరాలతో పాటు మరో 150 ఎకరాలు రైతుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ భూములు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనువుగా ఉన్నాయా.. లేదా.. అన్న విషయంలో ఎయిర్‌పోర్ట్ అధికారుల బృందం అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రతిపాదిత స్థలం లేఅవుట్లను పరిశీలించారు. కూటమి సర్కార్ చొరవ వల్లే ఎన్నో ఏళ్ల తమ కల సాకారం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు స్థానికులు.భూముల



ధరలు పెరగడంతో పాటు స్థానికంగ విద్యా, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయంటున్నారు. ఒంగోలు సమీపంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల ప్రకాశం జిల్లా పారిశ్రా మికంగా అభివృద్ధి చెందుతోంది. తూర్పు ప్రకాశంలో ఇంతవరకు ఎలాంటి పెద్దపరిశ్రమలు లేకపోవడంతో కోస్తాతీరం అభివృద్ధి చెందలేదు. రానున్న రోజుల్లో ఒంగోలుసమీపంలో విమానాశ్రయం, కొత్తపట్నం దగ్గర పోర్టు నిర్మిస్తే తూర్పు ప్రకాశం అభివృద్ధిలో అగ్రభాగం లోఉండే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర విమానయానసంస్థ అధికారులు ఒంగోలులో పర్యటించిన నేప థ్యంలో జిల్లా ప్రజల్లో విమానాశ్రయం ఆశలు చిగురిస్తున్నాయి? విమానాశ్రయం ఏర్పాటుకు ఎపిఎడిసికి 1.92 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతో జిల్లా ప్రజల్లోపూర్తిస్థాయి నమ్మకం ఏర్పడింది. ప్రతిపాదనలు పట్టాలెక్కాయి.

# నామినేటెడ్ పోస్టులకు కండిషన్స్...

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికే రెండు విడతల్లో దాదాపు 80 పోస్టులను భర్తీ చేసిన సీఎం చంద్రబాబు..ఇప్పుడు మిగిలిన నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 11వందల ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్న చంద్రబాబు..పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని..పనితీరు ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు చంద్రబాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళు పార్టీ..క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.టీడీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఇక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు సీఎం. ఎమ్మెల్యేలం..ఎంపీలం అయిపోయాం కాబట్టి ఇక కార్యకర్తలతో పనిలేదని అనుకోవద్దని.. కష్టపడిన క్యాడర్, లీడర్‌కు న్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులు భర్తీ ఉండాలన్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది కూటమి సర్కారు.

అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లు కాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పలు కీలక శాఖల కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని అంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారుఇలా ఆశావహులు లిస్ట్ చాలా పెద్దగా ఉంది. కూటమిలోని మూడు పార్టీల నుంచి నామినేటెడ్ పోస్ట్ కోసం పోటీ పడుతున్న నేతలు..ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలు, టికెట్ త్యాగం చేసిన లీడర్లు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారు..పార్టీ పదవుల్లో కీలక పోస్టులు దక్కించుకునేదెవరో మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

# జవాబుదారీతనం లేని పాలక,ప్రతిపక్షాలు !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివర్లో ప్రారంభమవుతున్న వేళ కొత్తగా ఆశలు చిగురిస్తున్నా.. అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గత పదేళ్ల కాలంలో బడ్జెట్ సమావేశాల ద్వారా ఎలాంటి అద్భుతాల ను చూడలేదు. ప్రజలు రక్తమాంసాలు ధారపోసి కడుతున్న పన్నులతో పాలకులు జలసాలు చేస్తున్నారు. ఫస్ట్‌క్లాస్ రైళ్లల్లో, విమానాల్లో తిరుగు తున్నారు. అందమైన భవంతుల్లో ఉంటున్నారు. తమ అవసరాలకు లెక్కకు మిక్కిలి ఖర్చు పెట్టుకుంటు న్నారు, తమకు అవసరమైన మేరకు జీతాలు పెంచేసుకుంటున్నారు. పెన్షన్లు పొందుతున్నారు. కానీ వీరంతా దేశం కోసం, ప్రజల కోసం ఏనాడూ ఆలోచించడం లేదు. ఒక్క సమస్యపైనా చర్చించడం లేదు. బడ్జెట్‌లో గొప్పగా కేటాయింపుల పేరుతో నిర్మలమ్మ విన్యాసాలు చూస్తూనే ఉన్నాం. ఉద్యోగాలు రావడంలేదు. ధరలు తగ్గడంలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ తిప్పలూ తగ్గడం లేదు. ఈ క్రమంలో బడ్జెట్ కొత్తగా ఉంటుందని ఎవ్వరైనా భావించినా, ఊహించినా భంగపాటు తప్పదు. ఈ నెల 31న మొదలయ్యే తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. రెండవ విడత సమావేశాలు నెల రోజుల తర్వాత మార్చి 10 మొదలై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. గురువారం అంటే 30న అకిలపక్ష భేటీ యధావిధిగా ఉంటుంది. ఫలానా సమస్యలపై చర్చించాలని విపక్షాలు, సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రభుత్వం కోరడం ఏటా జరుగుతున్న తంతు కావడం విశేషం. అందువల్ల మనం అద్భుతాలు సృష్టిస్తారని అనుకోవడానికి లేదు. ప్రధానంగా విపక్షం కూడా పెద్దగా సీరియస్‌గా ఉండడం లేదు. వారికి పదవులు, గద్దెనెక్కే వ్యూహాలపై ఉన్న ధ్యాస, ఆలోచన ప్రజల సమస్యలపై ఉండడం లేదు. అందుకే చిన్నచిన్న సమస్యలను పెద్దవిగా చూపుతూ ఆందోళనలుచేయడం, వాకౌట్లు చేయడం, సమావేశాలను వాయిదా వేయించడం వంటి విన్యాసాలతో సరిపుచ్చు తున్నారు. ఇకపోతే తొలివిడత సమావేశాలు ప్రారంభం రోజున అంటే 31న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసగిస్తారు. ఇదికూడా అనవాయితీగా వస్తున్న ఆచారం. మర్నాడు, ఫిబ్రవరి 1న అర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2025-26 కు వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. అర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ఒక విశేషం అయితే, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి తొలి బడ్జెట్ కావడం మరో విశేషంగా చూడాలి. ఇవన్నీ కూడా యాంత్రికంగా సాగుతున్న తంతు గానే చూడాలి. వీరు బడ్జెట్ ప్రవేశ పెట్టడం, బాగుందని చంకలు గుద్దుకోవడం, బాగోలేదని విపక్షాలు విమర్శించడం కూడా యథాలా పంగా జరిగిపోతూ ఉంటుంది. అందుకే పార్లమెంట్ సమావేశాల పట్ల రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్యులలో కూడా ఏయేటి కాయేడు ఆసక్తి సన్నగిల్లుతోంది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానా లను చర్చించి, పరిష్కార మార్గాలు చూపించవలసిన పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని పార్లమెంట్ గురించి గొప్ప లు చెబుతున్న నేతలు కావచ్చు, అధికార ప్రతిపక్షాలు రెండూ కూడా పార్లమెంట్‌కు తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఏదో మొక్కుబడి తంతుగా, సమావేశాలు నిర్వహించడమే కానీ, పద్ధతిగా, ప్రజాస్వామ్య బద్ధంగా సభను నిర్వహించాలనే ఆలోచన, ఇరుపక్షాల్లోనూ కనిపించ దం లేదు. అందుకే బడ్జెట్ సమావేశాలే కాదు..ఎప్పుడు సమావేశాలు జరిగినా మమ అనిపించేస్తున్నారు. గత శీతాకా పార్లమెంట్ సమావే శాలు కూడా ఇలాగే ముగించేశారు. అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించాలన్న నెపంతో కాంగ్రెస్ నానా యాగీ చేసిన సంగతి దేశం మరచిపోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ప్రారంభమవు తున్నాయని అంటే, సమావేశాల్లో ఏయే అంశాలు చర్చకు వస్తాయి, ప్రజాసమస్యలు ఏ మేరకు చర్చకు వస్తాయి, అనే చర్చ ఒకప్పుడు జరిగేది. అధికార పార్టీ ఒళ్లు దగ్గర పెట్టుకుని ఉండేది. ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధం అయి వచ్చేది. ఇప్పుడా శ్రమ ఇరువర్గాలకు లేకుండా పోయింది. బడ్జెట్ సమావేశాలు అనగానే ధరలు తగ్గిస్తారా, పెంట్రోల్‌పై సుంకాలు ఎత్తేస్తారా, ఇనకమ్ ట్యాక్స్ స్లాబులు తగ్గుతాయా అని చూస్తుంటారు. కానీ ఇవేవీ పట్టడం లేదు. అంతెందుకు ఇవన్నీ చర్చించడానికి అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగుతాయా అన్నదే అనుమానం. ఎందుకంటే విపక్షాలు ఏదో ఒక గొడవను ముందుకు తీసుకుని వచ్చి బాయ్‌కాట్ చేయడం అలవాటు చేసుకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత నుంచి ఏమో గానీ మన్మోమన్ నాటి నుంచి నేటి మోడీ వరకు పార్లమెంట్ సమావేశాలు, దేశంలో రాజకీయాలు దిగజారయని చెప్పడానికి సంకోచించాల్సిన పనిలేదు. సమావేశాలు జరిగినప్పుడల్లా ప్రజాధనం వృథా కావడం మినహా మరో ప్రయో జనం కానరావడం లేదు. దిగజారుతున్న పార్లమెంట్' ప్రమాణాలకు గత పార్లమెంట్ సమావేశాలన్నీ కళ్లకు కట్టాయి. అందుకే ఇప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ఏదో పొడుస్తారని అనుకోవడానికి లేదు. పార్లమెంట్ సమావేశాల సమయం వృథా కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. దీనికి పార్లమెంట్ సభ్యులు సమాధానం చెప్పాలి. ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రజాస్వామ్యం అవసరమా అన్న చ ర్చ చేయాలి. పార్లమెంట్ సభ్యులను రీకాల్ చేయగలిగేలా రాజ్యాంగం ఉండాలి. ప్రజా ధనం వృథా చేయడం, వరుసగా కొందరే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నిక కావడం వంటివన్నీ పోయినప్పుడే మన దేశం బాగుపడగలదు.

# గద్దర్ కు కళాకారుల గాన నివాళి



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలో కళాకారులు గాన నివాళి జోహార్లు అర్పించడం జరిగింది. శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గద్దర్ సేవలను పోరాటాలను కొనియాడుతూ పాటలు పాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంథని వెంకటస్వామి (ఢిల్లీ), దుబాస్ శ్రీనివాస్, చిలక సమ్మన్న, పులిపాక భావన, వడ్లకొండ రవి వర్మ, కోట మహేష్, నాగరాజు, మడిపల్లి దేవా, గొరింకల సురేష్ అంజలి, స్వరూప కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం లేక శూన్య పెట్టుబడి (కృత్రిమ రసాయన రహిత లేక పర్యావరణ హిత) వ్యవసాయాల ప్రచారం నడుస్తున్నది. ఈ తరహా వ్యవసాయం రైతుల్ని వ్యవసాయ సంక్షోభం నుండి బయట పడెయ్యటమేకాక రైతు సాధికారతకు, రైతు రక్షణకు దోహద పడుతుందని చెప్పబడుతున్నది. ఇది ఎంత వరకు సాధ్యం? శాస్త్ర విజ్ఞానం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసి, ప్రగతికి దోహద పడాలని ఆశించే 'జన విజ్ఞాన వేదిక' ఆ అంశం మీద చర్చ నడవాలని ఆశిస్తున్నది. వ్యవసాయ సంక్షోభం మూలాలెక్కడీ: శ్రమకు తగ్గ ఫలితం, పొందుతున్న ప్రతిఫలానికి తగిన శ్రమ సమాజానికి ఇరుసుగా ఉండాలి! అందరికీ పోషకాహారం, సౌకర్యవంతమైన నిలువ నీడ, విద్య, వైద్య సౌకర్యాలు ఇవ్వగల సమాజం కావాలి! అయితే దానికి సోషలిజమే పరిష్కారమన్న 'మార్క్సిజం'ను అందుకొన్న లెనిన్, స్టాలిన్, మావో, హెూచిమిన్, కాస్ట్రోల వరవడిని ఆపేదెలా? ప్రపంచంలో "సోషలిస్టు జాడ్యం తగ్గేదెలా"? వంటి అంశాలతో అమెరికా రూజ్‌వెల్ట్ ప్రవేశ పెట్టిన 'న్యూ డీల్' (అమెరికా మార్క్ సోషలిజం) థియరీ ఫలితమివ్వలేదు. ఆ కూడలిలో ఉద్భవించిన మేధావుల (మాయగాళ్ల) ప్రతిరూపమే "రీగన్-థాచర్-కిసింజర్" స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం. దాని ప్రభావితులైన గోర్బచేవ్-డెంగ్ సియావులు (తాత్వికత) ప్రపంచ వరవడిని మరో వైపుకు తిప్పారు. ఫలితంగా గాంధీలు, నరసింహారావులు, చిదంబరంలు, ముఖర్జీలు, మన్మోహన్లు భారతదేశంలో ఉద్భవించారు. వారి వారసులు మన రాష్ట్ర పాలకులలోనూ వున్నారు. వీరి వల్ల వర్ధమాన దేశాలకు కీలకమైన సంక్షేమ పథకాలు, సామాజక సంస్కరణలు అటకెక్కించబడ్డాయి. 'అభివృద్ధి'కి అర్థం మారిపోయిం ది. వాణిజ్య వ్యవస్థల దిశ మారింది. ప్రపంచీకరణ రూపాంతరం చెందింది. 'స్వేచ్ఛా వాణిజ్యం' రెక్కలు విప్పిన ఫలితంగా అభివృద్ధి చెందే దేశాల కీలక రంగం-వ్యవసాయం- బలి చేయబడ్డది. దానికి తార్కాణమేభారత వ్యవసాయ ముఖ్యపాత్రధారులైన రైతులు, రైతుకూ లీలు ఆత్మహత్యలకు పాల్పడే, నిత్యం వలసలు వెళ్లే స్థితి వచ్చింది. ఆహార భద్రతకు తిలోదకాలిచ్చే మార్పులు వచ్చాయి. ఆయుధాలతో పాటు ఆహారం కూడా దిగుమతి చేసుకోవచ్చనే ధోరణి ప్రబలింది. సమాంతరంగా కుటుంబ వ్యవసాయ పతనం బడుగు దేశాలకు నష్టమనే విశ్లేషణను "ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ" ముందుకు తెచ్చింది. ధరిత్రీ సదస్సుల ద్వారా పర్యావరణ పతనం, ప్రజారోగ్య నిర్లక్ష్యం, బీదరికం తీవ్రతలు చర్చకొచ్చాయి. ధరిత్రీ సదస్సులు, సహస్రాబ్ది లక్ష్యాలను బడుగు దేశాలు ముందుంచాయి. వ్యవసాయాన్ని (ఆహార రంగాన్ని) మార్చాల్సిన అవసరాన్ని హేతుబద్ధంగా ముందుకు తెచ్చాయి. నిరంతర భద్రతల్ని పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా 'కాప్' (కాన్ఫరెన్స్ అఫ్ పార్టీస్) సదస్సులు జరిపి, అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతల్ని గుర్తు చేస్తూ వచ్చింది (తాజాగా కాప్ 29 సదస్సు బాకూ నగరం, అజర్‌బైజాన్‌లో జరిగింది). పర్యావరణ సంక్షోభాలు, పరిష్కారాలపై చర్చ జరుగుతూనే ఉంది.పాలకులు-ప్రకృతి వ్యవసాయం: నూతన శతాబ్ది ప్రారంభంలో మళ్లీ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామనే పాలకులు (పాత వాళ్లే) రూపాంతరం చెందారు. మానవీయ కోణాన్ని ముందుకు తెచ్చి అభివృద్ధి దిశ మార్చబోతున్నట్లు నమ్మబలికారు. ఆ దశలో ముందుకు తెచ్చినదే భారతదేశ కృత్రిమ రసాయన రహిత వ్యవసాయం లేక ప్రకృతి సేద్యం. దానికి జపాన్ దేశ 'మసానొబు పుకువొకా' వంటి వారు దారి చూపారు. రైతు సాధికారత, బీదరికం తొలగింపు వంటి నినాదాలు ఊపందుకున్నాయి. ఆహార భద్రతా చట్టాలు, ఉపాధి హామీ పథకాలు, మానవీయ కోణంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందాయి. ఈ వరవడి ప్రపంచ వాణిజ్య సంస్థకు, విత్తన రంగ సంస్థలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సరిపడలా. అందుకే బుష్-రైస్-మోన్‌శాంటో-క్లింటన్-బిల్‌గేట్ల అభివృద్ధి పథకాన్ని ముందుకు తెచ్చారు. మళ్లీ వ్యవసాయ అభివృద్ధి పథకాలు మార్చారు. దాన్నే 'ఇండో-యు.ఎస్ నాలెడ్జ్ ఇనీషియేటివ్ అన్ అగ్రికల్చర్' అనమన్నారు. అమెరికన్ విశ్వవిద్యాలయాల విత్తన ప్రణాళిక భారత దేశానికి అనువైనదనే వైఖరిని చొప్పించింది. అయినా వ్యవసాయ సంక్షోభం ఆగలేదు. పర్యావరణ పతనం, ప్రజారోగ్య క్షీణత పెరుగుతూనే వచ్చింది. రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ అధ్యయనాలు ముందుకొచ్చాయి. సాంద్ర వ్యవసాయం (హరిత విప్లవాన్ని) "చాంద్ర వ్యవసాయంగా" (ఇజ్రాయిల్-కుప్పం పంటల సాగు) మార్చగలిగిన సంస్కరణల వెతుకులాట మొదలయ్యింది. కంపెనీలతో కూడిన సహకార వ్యవసాయం ప్రతిపాదించబడింది. ఆహార ఉత్పత్తిదారుడి కేంద్రంగా వ్యవసాయాన్ని మరల్చాలని, రైతు అజమాయిషీలో ప్రాథమిక వ్యవసాయ వనరు (భూమి, సాగు నీరు) ఉండాలని, ప్రత్యామ్నాయ

చేశాయి. సమాంతరంగా ప్రభుత్వ శాఖలు అవు కేంద్ర వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు, కంపెనీ సహకార సేద్యం వంటి వాటిని ముందుకు తెచ్చాయి. అజాదీ కా అమృతాన్ని పంచుతున్నట్లు రైతుల్ని కూడా ఊరిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం పెరుగుతూనే ఉంది. అయినా పాలకుల తీరు మారడం లేదు. మొన్నటి క్యూబా, నిన్నటి శ్రీలంక దేశాల అనుభవం వారి తలకెక్కడం లేదు. ఇంకా రైతు సాధికార నినాదాలతో వ్యవసాయ రంగ ఉద్ధరణే కీలక లక్ష్యంగా ప్రచారం చేస్తూనే ఉన్నాయి ప్రభుత్వాలు. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం: తాజాగా, 2024-25 వార్షిక బడ్జెట్ సమయంలో ప్రకటించిన 'జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం' ద్వారా కోటి మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయంలోకి చేర్చాలనే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాన్ని "భారతీయ ప్రాకృతిక కృషి పధాతి:" అనమన్నారు. దీనికోసం రూ.4,646 కోట్లు కేటాయించామని ఆర్థికమంత్రి గొప్పగా పార్లమెంట్‌లో ఉటంకించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ కృత్రిమ రసాయనాలకు బదులుగా, అవు ద్వారా లభించే సేంద్రియ ఎరువులు, అడవి మొక్కల కషాయాలు వాడేలా చూస్తారట. ఈ వ్యవసాయం పలు రకాల పంటల సాగు, పశు పాలన, అడవి చెట్ల పెంపకంలో భాగంగా ఉంటుందట. ఈ సాగు భూసారాన్ని రక్షించటమేగాక, పర్యావరణ, ప్రజారోగ్య రక్షణలకు తోడ్పతుందని చెప్తున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ఫలితాలను అంచనా వేసే నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో భాగమైన జాతీయ వ్యవసాయ విజ్ఞాన అకాడమీని నియమించింది. సమాంతరంగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ (సెస్)-హైదరాబాద్ కూడా అంచనా వేసింది. అలానే స్వయం సహాయక వ్యవస్థ ఎన్విరాన్‌మెంట్ సపోర్ట్ గ్రూప్ కూడా అధ్యయనాల్ని ప్రకటించింది (వికాస్ వాసుదేవ, 2024 ది హిందు). శ్రీలంక ప్రకృతి వ్యవసాయ ప్రయోగం పరిణామాలు కూడా 2024లో ప్రముఖంగా చర్చకొచ్చాయి. అనేక మంది వ్యవసాయ రంగ నిపుణులు ప్రకృతి వ్యవసాయ సాధ్యాసాధ్యాన్ని, ఆ ఫలితాల ఆధారంగా విశ్లేషించారు. వాటిని క్లుప్తంగా చర్చించిన డా.యం.ఎస్ సిద్ధూ (పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం) తన కీలకమైన, శాస్త్రీయమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దాని ప్రకారం ప్రకృతి వ్యవసాయం%ఠ%సమగ్ర పోషక, రక్షణ వ్యవసాయం కంటే మిన్న అనేది అవాస్తవం. ముఖ్యంగా అధిక జనాభాగల దేశాల్లో అది వెంటనే సాధ్యపడదు. అంతమాత్రం చేత వ్యవసాయ రసాయనాల్ని విచ్చలవిడిగా వాడే విధానం కేంద్రంగా ఉన్న ప్రస్తుత పంటల సాగు ప్రయోజనమని చెప్పలేము. కాబట్టి భూమిని, పర్యావరణాన్ని రక్షించగల, ప్రజారోగాన్ని కాపాడగల విధానం మనకు కావాలి. దానికి తగిన సంస్కరణల్ని ప్రభుత్వాలు చేపట్టాలి. అప్పుడే కీలక ఉత్పత్తిదారులు, వినియోగదారులు సమంగా రక్షించబడతారు.

దళం 1977 ఫిబ్రవరి 1న ఏర్పాటైంది. 1978 ఆగస్టు 18న తీరరక్షక దళ చట్టాన్ని చేయడంతో ఈ రక్షణ దళం భారత యూనియన్ సాయుధ బలంలో ఒక భాగంగా రూపొందింది. 10 ఓడరేవులు, 3,700 కి.మీ. తీరప్రాంత సరిహద్దులను శత్రువుల బారి నుంచి కాపాడడం, తీరం వెలుపల ఉన్న పారిశ్రామిక స్థావరాలను రక్షించడం, అపదలో ఉన్న మత్స్యకారులను రక్షించడం, స్మగ్లింగ్ వ్యతిరేక చర్యలలో కస్టమ్స్ శాఖకు తోడ్పాటు అందిస్తూ, సముద్ర సంబంధ వాతావరణ రక్షణ మొదలైనవి ఈ దళం విధులు. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌక దళం అవసరం ఏర్పడింది. ఇందు కారణంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. 1971 అగస్టులో సమితి తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీర రక్షణకు కావాల్సిన వనరులను నౌక దళానికి సమకూర్చింది. కొంత కాలం తరువాత అప్పటి నౌక దళాధిపతి అడ్మిరల్ కోహ్లీ ఒక స్వతంత్ర బలగ ఏర్పాటునకు రక్షణ శాఖ కార్యదర్శికి ప్రతిపాదించారు. ఇందు కారణముగా సెప్టెంబర్ 1974, రుస్తుంజి సమితి ఏర్పాటు అయింది. సమితి నివేదిక కారణంగా, 1978 అగస్టు 18న పార్లమెంట్ తీర్మానం ఆధారంగా భారతీయ తీరరక్షక దళం ఏర్పాటైంది. వైస్ అడ్మిరల్ వి ఏ కామత్ మొదటి అధిపతి గా నియమించబడ్డారు. ఏర్పాటు సమయంలో ఏడు నౌకలు కేటాయించబడ్డాయి. అప్పటి నుండి దళంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కోస్ట్ గార్డ్ దేశం యొక్క సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు జాతీయ భద్రతను ప్రోత్సహించడానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## ఏరియా విభాగ అధిపతులసన్మానం

భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: ఇల్లందు ఏరియా లో పని చేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్.ఓ. టు జి.యం. బొల్లం వెంకటేశ్వర్లు ను జియం కార్యాలయం నందు జి.యం. వీసం. కృష్ణయ్య ఇతర విభాగ అధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హెూదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, సంస్థకు వారు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, నాగరాజు నాయక్, అంజిరెడ్డి, దిలీప్ కుమార్, కె.రామదాసు, శివ వీరకుమార్, నాగేశ్వరరావు, సాయి స్వరూప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులు.. కట్టుకథలా...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు ఇటీవల జరిగింది. ఈ సదస్సుకు భారత్ నుంచి పలు రాష్ట్రాల ప్రతినిధులు వెళ్లారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు వెళ్లారు. ఇక ఏపీ నుంచి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్‌తోపాటు అధికారులు వెళ్లారు. అయితే ఇరు రాష్ట్రాలకు వచ్చిన పెట్టుబడులు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.దావోస్‌లో ఏటా జనవరిలో ప్రపంచ వాణిజ్య సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు భారత్‌తోపా టు ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతిధులు వెళ్తారు. పెట్టుబడులను ఆకర్షిస్తారు. తద్వారా దేశ అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా ఈ సదస్సుకు ప్రతినిధులు వెళ్తున్నారు. అయితే రెండేళ్లుగా దావోస్ సదస్సులో తెచ్చిన పెట్టుబడులపై ఇరు రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవలో రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ వెళ్లొచాయి. ఈ పర్యటన తర్వాత ఇరు రాష్ట్రాలకు వచ్చిన పెట్టబడిపై తీవ్ర చర్చ జరుగుతోంది. దేశం నుంచి వెళ్లిన రాష్ట్రాల్లో మహారాష్ట్రకు అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఏపీకి ఎలాంటి పెట్టుబడులు రాలేదు. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీకి ఎందుకీ దుస్థితి అని నెటిజన్లు నిలదీస్తున్నారు.ఇక దావోస్ పెట్టుబ డులపై తెలంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తలో విధంగా స్పందిం చాయి. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సాదించిన అతిపెద్ద విజయం ఈ దావోస్ పర్యటన అని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈమేరకు ప్రెస్‌మీట్ పెట్టి మరీ రూ.1.80 లక్షల కోట్ల పెటుట్బడులు సాధించామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ ఇంత భారీగా పెట్టుబడులు రాలేదని తెలిపారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ అనుకూల మీడియా కూడా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయని ప్రచారం చేస్తున్నాయి. ఇక ఏపీ విషయంలో మాత్రం మీడియా భిన్నంగా స్పందిస్తోంది. ఈ పత్రిక కథనాలు చూస్తేనే తెలంగాణకు, ఏపీకి పెట్టుబడులు ఎలా వచ్చాయో సులభంగా అర్థమవుతుంది. తెలంగాణ ఎడిషన్‌లో దావోస్ ధమాకా అనే శీర్షిక తో కథనాలు ప్రచురించాయి.దుమ్మురేపినతెలంగాణబృందం అంటూ మరో పత్రిక కథనం ఇచ్చింది. ఇక ఏపీలో ఇవే పత్రికలు మళ్లీ ఏపీ బ్రాండ్, పేరుతో కథనం ఇచ్చింది. దావోస్ సదస్సులో బయట పడ్డ మన ఎనర్జీ అని మరో కథనం వచ్చింది. ఏపీలో పరిశ్రమల స్థాపనకు అనుకూలతను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ వివరించారని ఇచ్చారు. దీంతో కట్టు కథలు అల్లుతున్నారని జనం మండిపడుతున్నారు.పత్రికల కథనాలు ఎలా ఉన్నా.. ఏపీ మంత్రి లోకేశ్ మాత్రం దావోస్ పర్యటనపై స్పందించారు. దావోస్‌లో పెట్టు బడులకు ఒప్పందాలు జరగవని, కేవలం చర్చలు మాత్రమే జరుగు తాయని వెల్లడించారు. దీంతో గొప్పలు చెప్పడంలో తండ్రికి మించిన తనయుడిగా లోకేశ్ తయారయ్యాడని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ మాత్రానికి దావోస్ వెళ్లడం దేనికి అని కూటమి నేతలు కూడా గుసగుసలాడుతున్నారు. ఎలాంటి ఒప్పందాలు చేసుకోకపోవడం ఏంటని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ సాధించిన పెట్టుబడులను ఏపీ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోంది.

## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి పుస్తకాలు ఉంచాలి

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31:పోటీ పరీక్షలకు సిద్ధపడే పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి తెలిపారు. శు క్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రంథాలయ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక ప్రియులకు, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి ఉపయోగకరంగా జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, అదేవిధంగా జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ మరియు మునిసిపాలిటీ నుండి ఎప్పటికప్పుడు గ్రంథాలయ పన్ను చెల్లించాలని అదనపు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలు 2025-2026 బడ్జెట్ అంచనాల ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణరావు, జిల్లా గ్రంధాల సంస్థ కార్యదర్శి టి. శ్రీలత, జిల్లా విద్యాశాఖ నుండి రమేష్, పౌర సంబంధాల సమాచార శాఖ నుండి హన్మంత్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో యమునానదే ఎన్నికల అంశం..

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఇదే ఊపులో పంజాబ్ లోనూ గెలుపును సొంతం చేసుకుంది. ఐతే ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో దూకుడు మొదలుపెట్టింది. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో హుందాగా మాట్లాడతాడని పేరుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈసారి ఎందుకో లైన్ తప్పినట్టు కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో తన పార్టీ చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక.. పక్క రాష్ట్రమైన హర్యానాపై తీవ్రమైన విమర్శలు చేశారు. హర్యానాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సంచలన విజయం సాధించింది. అ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ కొనసాగుతున్నారు. అయితే హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహించే యమునా నదిలో హర్యానా ప్రభుత్వం ప్రమాదకరమైన కలుషితాలను కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దీంతో ఒకసారి గా రాజకీయంగా దుమారం చెలరేగింది. అరవింద్ ఆస్థాయిలో ఆరోపణలు చేయడంతో.. దానిని తిప్పి కొట్టడానికి హర్యానా ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ రంగంలోకి దిగారు. వెంటనే యమునా నదిలోకి దిగి నీటిని తాగి.. కేజ్రీవాల్ కు షాక్ ఇచ్చారు. " యమునా నదిలో విషపూరిత వ్యర్థాలను కలుపుతోందని మా ప్రభుత్వం మీద అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. నేను ఇప్పుడు ఆ నీటిని తాగాను. ఆరోపణలు చేసిన వ్యక్తి తదుపరిగా ఏం మాట్లాడతారో నేను చూడాలని భావిన్తున్నానని" నాయబ్ సింగ్ వ్యాఖ్యా నించారు.యమునా నదిలో హర్యానా ప్రభుత్వం విషపూరిత పదార్థాలు కలుపుతోందని కేజ్రీవాల్ ఆరోపించిన నేపథ్యంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. "అరవింద్ చేసిన ఆరోపణలు దేశానికే అవమానకరం.. హర్యానాలో ఉన్న ప్రజల బంధువులు ఢిల్లీలో నివసిస్తున్నారు. అలాంటిది సొంత ప్రజలు తాగే నీళ్లల్లో విషం ఎందుకు కలుపుతారు. యమునా నదిలో నీటిని న్యాయమూర్తులు, దౌత్యవేత్తలు, పేద ప్రజలు తాగుతున్నారు. ఆ నీటిని నేను కూడా తాగుతున్నాను. అలాంటిది హర్యానా ప్రభుత్వం యమునా నీటిలో విషాన్ని ఎందుకు కలుపుతుందని" ప్రధాని ప్రశ్నించారు. మరోవైపు యమునా నదిలో విష పదార్థాలు కలుపుతోందని హర్యానా ప్రభుత్వంపై అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. సోనే పాట్ ప్రాంతంలో బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు అరవింద్ కేజ్రీవాల్ పై కేసు నమోదు చేశారు. మరి ఇప్పటికైనా ఈ వివాదం ముగున్తుందో? లేక ఇంకా కొనసాగుతుందో? వేచి చూడాల్సి ఉంది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు.కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.

భూమిని సైతం అక్షర సైనికులను తయారు చేసేందుకు ధారదత్తం చేసిన ఆయన ప్రత్యేకతల గురించి ఒక్కసారి చెప్పుకుంటే..

ఇది చరిత్ర.. : ఫరూక్ నగర్ మండల కేంద్రంలో నివాసం ఉండే ఎన్ కే రంగారావు స్వగ్రామం కేశంపేట మండలం నిర్దవెల్లి. నిజాం కాలంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువుతీరిన ఆయన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్పంచుకున్నారు. తర్వాత కాలంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారు. తనకున్న జీతంలో విద్యాలయాలకు డబ్బులు ఖర్చు చేస్తూ ఎంతోమందికి చదువు చెప్పించిన ఘనత ఆయన సొంతం. ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం కోసం కోట్ల విలువైన తన సొంత భూమిని ఆయన ప్రభుత్వానికి ఇచ్చారు. ఫరూక్నగర్ మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలకు కూడా ఆయన సేవలు అందించారు. ఇక షాద్ నగర్ పరిధిలో మొట్టమొదటి ఐటిఐ, టిటిఐ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వంటివి ఆయన అధ్వర్యంలోనే రూపుదిద్దు కున్నాయి. చదువుకునే ఆర్థిక స్తోమత లేని వారిని కూడా చేరదీసి తన కళాశాలలో, పాఠశాలల్లో చదువులు చెప్పించడం, టిటిఐ, ఐటిఐ శిక్షణల ద్వారా వారికి ఉపాధి అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆయన చేపట్టారు. అక్షర సేవలో అలుపెరుగని సేవకుడిలా ఆయన ముందుకు సాగిన తీరు చిరస్మరణీయం. మొగిలిగిద్దతో అనుబంధం.. : షాద్ నగర్ నియోజకవర్గం లో మొట్టమొదటి పాఠశాల మొగిలిగిద్ద



పాఠశాల. 1873లో కేవలం ఉర్దూ మాధ్యమంగా ఉన్న ఈ పాఠశాలను 1956లో బూర్గుల రామకృష్ణారావు సహకారంతో ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడమే కాకుండా, తెలుగు మీడియంలో ఈ పాఠశాల ద్వారా ప్రవేశపెట్టి కీర్తి గడించారు. అప్పట్లో పాఠశాలకు ఎలాంటి సదుపాయాలు లేకపోయినా తనకున్న కొద్దిపాటి జీవితంలో నుంచి ఫర్నిచర్ తెప్పించి ఏర్పాటు చేయడం, దాతల సహకారంతో పాఠశాలకు సదుపాయాలు చేకూర్చడం వంటివి చేపట్టారు. చుట్టుముట్టున్న గ్రామీణ విద్యార్థులకు అక్షరం నేర్పించే ఈ పాఠశాలను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాల వేడుకను జరుపుకుంటున్న ఈ శుభ సమయంలో, సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న తరుణంలో ఈ పాఠశాల కోసం నిరంతర సేవకుడిలా కృషిచేసిన ఎన్కె రంగారావు సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: భార్య హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదీతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధించినట్లు గోదావరిఖని టూ టౌన్ సీఐ డాక్టర్ ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు. 2020 నవంబర్ 6 న కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన కోల స్వరూప ను ఆమె భర్త కోలా తిరుపతి ఇంట్లో ఎవరు లేని సమయంలో గొంతును నులిమి హత్య చేశాడని ఆమె సోదరుడు కన్నం రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కమాన్ పూర్ ఎస్సై శ్యామ్ పటేల్ అండర్ సెక్షన్ 302 ఐపిసి కింద కేసు రిజిస్టర్ చేశారు. అప్పటి గోదావరిఖని టూ టౌన్ సీఐ లక్ష్మీనారాయణ దర్యాప్తు చేసి నివేదికను కోర్టులో దాఖలు చేశారు. జిల్లా స్పెషల్ కోర్ట్ పి పి టి జ్యోతి రెడ్డి గోదావరిఖని వారు సాక్షి లను ప్రవేశపెట్టగా విచారణ అనంతరం అతనిపై నేరం రుజువు కాగా అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు గోదారి ఖని న్యాయమూర్తి టి .శ్రీనివాసరావు నిందితునికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది. నిందితునికి శిక్ష విధించడంలో కీలకపాత్ర వహించిన గోదావరిఖని టూ టౌన్ సిఐ ఎన్ ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కోర్టు లైసన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కే శంకర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎస్ అశోక్ ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ మరియు పెద్దపల్లి డిసిపి చేతన గోదావరిఖని ఏసీపి మడత రమేష్ అభినందించారు.

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటోలతో ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని ఆయన గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకుసాగాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో నేర్చుకుంటూ తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకునేలా ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ నిర్వాహకులు 8 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మన ఆర్థిక నేపథ్యాలు ఎలా ఉన్నా.. చదువును నమ్ముకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, హెచ్ఎం రాజేందర్, ఫౌండేషన్ సభ్యులు సూర్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం వల్ల ప్రణాలకు రక్షణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా మరియు పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన మోటారు సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి గణేష్ చౌక్ మీదుగా డా బీఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలినీ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు



హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి పలువురిని ఆకర్షించారు. అనంతరం డా బీఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పలువురు డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దేశంలో సగటున 70 శాతం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపడోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ ఒక్క సారి తమ కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుని వాహనం నడపాలని, తమతో పాటు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు భద్రతా నియమాలను, ప్రమాణాలను పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యం చేరాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూజిల్లాలో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడానికి హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా బొగ్గు, ఇసుక లారీలు రవాణా ఎక్కువగా జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో ద్విచక్ర ప్రమాదాల బారినపడి గాయపడి మరణిస్తున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు. ప్రతి రోజు పోలిస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంత మందిని జైలుకు పంపిన సంఘటనలు ఉన్నాయన్నారు. వాహన దారులు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని తెలిపారు. యువత ఎక్కువగా బైక్ లపై రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడుతూ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగులుస్తున్నారని అన్నారు. యువత తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను, ఆశయాలను గుర్తు పెట్టుకుని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్పీ సూచించారు. అంబేద్కర్ సర్కిల్ లో కళాకారులు హెల్మెట్ దరించాలని అట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, అదనపు ఎస్పీ బోనాల కిషన్, డిఎస్పీ సంపత్ రావు, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎస్ఐలు, సింగరేణి , జెన్కో అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందేలా చర్యలు

- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు ఉండాలి
- యువతకి స్వయం ఉపాధి అందేలా రుణాలను సత్వరం మంజూరు చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: బ్యాంకింగ్ సేవలు జిల్లాలోని ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని, జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102% ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని, పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సోమ్ము జమ జరిగినా రైతులకు అందించ డంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని, ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు. దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు. ఆధార్ తప్పులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యంలో 79% చేరుకున్నాం అని, ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు



చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు, మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించా మని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించు కున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల రుణాలలో ఎన్.పి.ఏ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల, ముద్రా రుణాల కింద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మూడు కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ ను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని, బ్యాంకు మేనేజర్ వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుం డం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని, రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91 లక్షల రుణం పంపిణీ చేశామని, మత్స్య శాఖ ద్వారా 81 మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసా య మార్కెటింగ్ ఇన్ ఫ్రా, ఎఫ్.పి.ఓ , పశుసంవర్ధక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారికి ఘన సన్మానం..



జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 31: హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా కరీంనగర్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బిజిగిరి షరీఫ్ ఏఈఓ మహేందర్ ను మాజీ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎర్ర రాజు అధ్వర్యంలో ఏఈవో మహేందర్ కు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాజు,తోపాటు గ్రామస్తులు రాచపల్లి వెంకటేష్, రవి, కిరణ్, తదితరులు ఉన్నారు..

# కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది



డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామెత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.




# సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

# స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య



పై ఫొటోలో అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీవుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. సహాయక నటిగానూ మెరిసింది. అయితే పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. సినిమాలకు క్రమంగా దూరమైపోయింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోస్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. ఇందులో ఆమె అల్ట్రా స్టైలిష్ లుక్ లో కనిపించింది. అది కూడా రాత్రి పూట రోడ్డు మీద పోజులిచ్చింది. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు షాక్ అవుతున్నారు. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సులో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. 2008లో అంతు ఇంతు ప్రీతి బంతు (తెలుగులో ఆడవారి మాటలకు అర్థాలే వేరులేలే లో కలర్స్ స్వాతి పాత్ర) కన్నడచిత్రంతో సినీరంగ ప్రవేశంచేసింది.ఆ తరువాత కన్నడలోనే 2009లో ఉల్లాస ఉత్సాహ సినిమాలో నటించింది. 2009లో ప్రేమించు రోజుల్లో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. ఆ తర్వాత సందడి, ఝుమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా అలరించింది.

# ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

# కొత్త స్క్రిప్ట్ రెడీగా ఉంది

కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్స్ట్ ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# ప్రముఖ నిర్మాత మృతి



ప్రముఖ నిర్మాత మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ నిర్మాత ఎవరంటే.. అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం మృతిచెందారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కనస్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఆయన అకాల మరణం ఇండస్ట్రీని విషాదంలోకి నెట్టివేసింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఎఐజి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న వేదరాజు.. త్వరలోనే కోలుకుని క్షేమంగా తిరిగి వస్తారని ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో.. సడెన్‌గా ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిర్మాత వేదరాజు టింబర్ మృతికి టాలీవుడ్ ఇండస్ట్రీ నివాళులు అర్పిస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.